ప్రజాశక్తి

శుక్రవారం 27 జనవరి 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మాట్లాడుతున్న బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

'బాపట్ల' పురోభివృద్ధికి కృషి

కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో బాపట్ల జిల్లా పురోభివద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ కె.విజయ కృష్ణన్ తెలిపారు. పోలీస్ కవాతు మైదానంలో గురువారం జరిగిన 74వ గణతంత్ర దినోత్సవంలో జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పర్యటిస్తూ కలెక్టర్ కె.విజయ కృష్ణన్, జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ పోలీస్ కవాతును పరిశీలించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమానహక్కులు కల్పిస్తూ రూపొందించిన రాజ్యాంగాన్ని ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తుందని కలెక్టర్ పునరుద్ఘాటించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రజలందరికీ చేరవేయడంలో ప్రభుత్వ యంత్రాంగం సఫలీకతమైందన్నారు. జిల్లా ఏర్పడిన నాటి నుంచి 17 లక్షలా 75 వేలా 429 మంది లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.5,885.12 కోట్ల నిధులను ప్రభుత్వం వెచ్చించిందని వివరించారు.

బాపట్ల జిల్లాలో తొలిసారిగా నిర్వహించిన గణతంత్ర వేడుకలు కనుల పండుగగా సాగాయి. త్రివర్ణ పతాకాల రెపరెపలతో, చిన్నారుల కేరింతలు, ప్రజల కరతాల ధ్వనులతో ప్రాంగణమంతా మార్మోగింది. పోలీస్ కవాతు మైదానంలో మువ్వెన్నల పతాకాలు రెపరెపల మధ్యలో జరిగిన వేడుకలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జిల్లా ప్రగతిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన సాగింది. జాతీయ సమైక్యత చాటి చెప్పే గేయాలకు వివిధ పాఠశాలల చిన్నారుల నత్యాలు ప్రత్యేకంగా అలరించాయి. విద్యార్థుల కోలాటం, డప్పు కళాకారుల ప్రదర్శన, విద్యార్థులు నిర్వహించిన ▶ 2లో

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- సమిష్టిగా జిల్లా అభివృద్ధికి కృషి
- వ్యవసాయ రంగానికి పెద్ద పీట
- సహకరిస్తున్న అందరికీ ధన్యవాదాలు
- కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్
- ఘనంగా 74వ గణతంత్ర వేడుకలు

జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్‌పి మల్లికగర్గ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో సమిష్టి కృషితో ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించటమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు కలెక్టర్ ఏఎస్. దినేష్‌కుమార్ వెల్లడించారు. దేశ 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి.. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ప్రజాప్రతినిధులు, ప్రజలకు ఆయన అభివాదం చేశారు. అనంతరం ప్రజలను ఉద్ధేశించి కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలనా సౌలభ్యం, ప్రజలకు చేరువగా ప్రభుత్వాన్ని తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేసి 38 మండలాలతో జిల్లాను ఏర్పాటు చేశారన్నారు. జిల్లాలో 719 గ్రామ/వార్డు సెక్రటేరియట్లలోని 6797 మంది ఉద్యోగుల ద్వారా ప్రజలకి సేవలను అందిస్తున్నామని, 2022-23 సంవత్సరంలో ఎపి సేవా సర్వీసెస్‌లో 14,33,378 సేవా వినతులను పరిష్కరించామన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేసిన తర్వాత, రాష్ట్రంలోనే అతి పెద్ద జిల్లాగా ప్రకాశం జిల్లా ఏర్పడిందన్నారు.

సహకరిస్తున్న వారికి ధన్యవాదాలు

జిల్లాలో అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు సహాయ సహకాలు అందిస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, మంత్రి, జిల్లా ప్రజాప్రతినిధులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో త్వరితగతిన న్యాయ సేవలందిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి,, న్యాయాధిపతులు, శాంతి భద్రతలను కాపాడుతున్న జిల్లా ▶ 3లో

అర్థాంతరంగా వెళ్లిపోయిన ప్రజాప్రతినిధులు

- గణతంత్ర వేడుకల్లో స్పష్టంగా సమన్వయలోపం
- ఉత్తమ అధికారుల ఎంపికపైనా పలువురి అసంతృప్తి

▶ 2లో

రైతులకు ఇచ్చిన

హామీలు నెరవేర్చండి

- రైతు సంఘాల నాయకుల డిమాండ్
- ట్రాక్టర్లతో నిరసన ర్యాలీ విజయవంతం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రధాని నరేంద్ర మోడీ రైతుసంఘాల నేతలకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పలు రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలు నగరంలో నిర్వహించిన ట్రాక్టర్ల నిరసన ▶ 2లో

ట్రాక్టర్ల ర్యాలీలో పాల్గొన్న రైతుసంఘాల నాయకులు, రైతులు

విజయ్‌గుప్తాకు 'పద్మశ్రీ'

▶ 4లో

ప్రమాదస్థలంలో స్థానికులను అడిగి కారణాలు తెలుసుకుంటున్న పోలీసులు

టైరు పగిలి..ఆటో బోల్తా

- మహిళ మృతి
- 21 మంది కూలీలకు గాయాలు
- ఇద్దరి పరిస్థితి విషమం

▶ 3లో

సొసైటీ ఎన్నికలు లేనట్లేనా..!

కొనసాగనున్న త్రిసభ్య కమిటీలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సహకార ఎన్నికలు ఇప్పట్లో నిర్వహించే పరిస్థితి కనిపించడం లేదు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికలు వాయిదా పడుతూ వస్తున్నాయి. మూడున్నర సంవత్సరాలుగా సొసైటీలకు ఎన్నికలు నిర్వహించలేదు. నామినేటెడ్ పద్ధతిలో రాజకీయ నాయకులను త్రిసభ్య కమిటీల పేరుతో కొనసాగిస్తున్నారు. సహకార ఎన్నికలు 2013 ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను ఎన్నుకున్నారు. 2018 ఫిబ్రవరితో పదవీకాలం గడువు ముగిసింది. అప్పట్లో టిడిపి ప్రభుత్వం పాత పాలక వర్గాలనే ఏడాది పాటు కొనసాగించింది. 2019 ఫిబ్రవరిలో ఎన్నిలు నిర్వహించాల్సి ఉండగా సాధారణ ఎన్నికల షెడ్యూల్, ఎన్నికలు రావడంతో సొసైటీలకు ఎన్నికలు జరగలేదు. మూడేళ్ల కిందటే ఎన్నికల కోసం కసరత్తు చేసినా ప్రక్రియ ఆగింది. 2020లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన సమయంలోనే నిర్వహిస్తారని అంతా ఊహించారు. సొసైటీల వారీగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేశారు. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసినా ఎన్నికలు జరగలేదు. ఈ నేపథ్యంలో వైసిపి ప్రభుత్వం పాలకవర్గాలను రద్దుచేసి 2019 ఆగస్టులో త్రిసభ్య కమిటీలను తెర పైకి తెచ్చింది.

అప్పటి నుంచి ఇప్పటి వరకు వీరి పదవీ కాలం పొడిగిస్తూ వస్తోంది. 2021 ఏప్రిల్‌లో ఎన్నికలు నిర్వహించాలను కున్నా కోవిడ్ కారణంగా నిలిచిపోయాయి. దీంతో పాలకవర్గం కాలాన్ని ఆరు నెలల పాటు పొడిగించారు. ప్రస్తుతం నామినేటెడ్ పాలకవర్గాలు కొనసాగుతున్నాయి. తాజాగా వీటి గడువు జనవరి 31తో ముగియనుంది. కానీ, ఇంతవరకు ఎన్నికల ఊసెత్తలేదు. మరో ఆరు నెలలు త్రిసభ్య కమిటీలకే బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. దీంతో ఈ ఏడాది కూడా సొసైటీలు త్రిసభ్య కమిటీలతోనే కొన సాగనున్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 176 సొసైటీలు ఉన్నాయి. వీటికి సంబంధించి త్రిసభ్య కమిటీల పదవీ కాలం జనవరితో ముగియనుంది. సొసైటీల ఎన్నికలు, త్రిసభ్య కమిటీల పదవీకాలం పొడిగింపుపై ఎలాంటి ఆదేశాలూ రాలేదని డిసిఒ రాజశేఖర్ తెలిపారు.

రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

(మొదటిపేజీ తరువాయి)

ర్యాలీ విజయవంతమైంది. మినీ స్టేడియం వద్ద జరిగిన కార్యక్రమానికి సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా 5405 రైతుసంఘాల ఆధ్వర్యంలో ఏడాది పాటు నడిచిన ఉద్యమం చారిత్రాత్మక మన్నారు. ఈ ఉద్యమాన్ని ప్రపంచం గుర్తించిందని, ఐక్యరాజ్యసమితి తమ మద్దతును ఇచ్చిందన్నారు. చివరకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత జాతికి క్షమాపణలు చెబుతూ మూడు చట్టాలను రద్దు రద్దు చేశారన్నారు. రాతపూర్వకంగా మోడీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాండూస్ తుఫాన్‌తో ప్రకాశం జిల్లాలో 11,000 ఎకరాలలో పొగాకు పంట దెబ్బతిందన్నారు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వంతోపాటు, పొగాకు బోర్డు గుర్తించిందన్నారు. విపత్తు సమయంలో కేంద్రం వెంటనే స్పందించి బోర్డు ద్వారా పొగాకు రైతులకు పరిహారం అందించాలన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మాబు మాట్లాడుతూ చారిత్రాత్మక ఉద్యమాన్ని బిజెపి ప్రభుత్వం తెలివిగా విరమింపచేశామని అనుకుంటుందని, రైతాంగ ఉద్యమం తాత్కాలిక విరమణ మాత్రమేనని తెలిపారు. రైతాంగ ఉద్యమం నేటితో మళ్ళీ ప్రారంభమైందని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పెంట్యాల హనుమంతరావు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు ఈ ఉద్యమం ఆగదని తెలిపారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.హనుమారెడ్డి, ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమాన్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ శక్తుల అనుకూల చట్టాలను కేంద్రం చేయటంతో ఆగ్రహించిన రైతులు ఏడాది పాటు ఢిల్లీలో ఉద్యమం చేశారన్నారు. దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వం మూడు చట్టాలు రద్దు ప్రకటించింది తప్ప ఇచ్చిన హామీలను అమలులో జాప్యంతో మరో ఉద్యమానికి రైతు సంఘాలు సమాయత్త మయ్యారన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2021 సంవత్సరం మొత్తం ఢిల్లీలో రైతులు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపారన్నారు. 2021 డిసెంబరు ఒకటిన ప్రధాని నరేంద్ర మోడీ భారత జాతికి క్షమాపణ చెప్పి పార్లమెంట్‌లో మూడు నెలల చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ ఇది పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వమని, ఉద్యమాల ద్వారానే రైతులు మద్దతు ధరకు చట్టబద్ధత సాధించుకోవచ్చన్నారు. రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.లలిత కుమారి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. మినీ స్టేడియం వద్ద ప్రారంభమైన ట్రాక్టర్ల నిరసన ర్యాలీలో 16 ట్రాక్టర్లతో పాటు 200 మోటార్ బైక్‌లతో రైతు నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, సిఐటియుజిల్లాఅధ్యక్షుడు కాలం సుబ్బారావు, సిపిఎం నాయకులు చౌదరి, సర్దార్, ఉప్పుటూరి ప్రకాశరావు, టివి ప్రసాదరావు, బి. వెంకట్రావు, టిడిపి నాయకులు పోలవరపు వెంకట్రామయ్య, పిఐడబ్బు సంధ్య, రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

'బాపట్ల' పురోభివృద్ధికి కృషి

(మొదటిపేజీ తరువాయి)

మల్లయోధుల విన్యాసం, రోప్ విన్యాసాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకర్షించాయి. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు, సలహాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డికి జిల్లా ప్రజానీకం తరపున ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, పార్లమెంట్ సభ్యులకు, శాసనమండలి సభ్యులకు, శాసనసభ్యులకు, ప్రజా ప్రతినిధులకు కలెక్టర్ కతజ్ఞతలు తెలియజేశారు.

ఎమ్మెల్యే ఏలూరి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలను మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్చూరు బొమ్మల సెంటర్‌లో కేక్ కట్ చేసి చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సలగల రాజశేఖర్, తెలప్రోలు శ్రీనివాసరావు, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు కోడూరి శేషబ్రహ్మాచారి, రాష్ట్ర మహిళా నాయకురాలు దాసరి ఉషారాణి, సిద్ధు, కె.శివ, నన్నపనేని రంగయ్యచౌదరి, షేక్ షంషుద్దీన్, ఎ.దేవి, జి.వెంకటరమణ, ఎవి. కృష్ణ పాల్గొన్నారు.

ఏలూరికి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న లోకేష్

మార్టూరు రూరల్ : టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పుట్టిన రోజు వేడుకలు తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర స్వామి సన్నిధిలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాల్గొని ఏలూరి సాంబశివరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు చెందిన టిడిపి నేతలు కూడా ఎమ్మెల్యే ఏలూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సచ్చిదానంద శాస్త్రికి పద్మశ్రీ పురస్కారం

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకికి చెందిన కోటా సచ్చిదానంద శాస్త్రి కేంద్ర ప్రభుత్వ పద్మశ్రీ అవార్డును ప్రకటించింది. ఆయన చిన్నం నుంచే హరికథ చెప్పేవారు. 56 ఏళ్ల క్రితం అద్దంకి నుంచి గుంటూరుకు వెళ్లారు. వారి ఇల్లు అద్దంకిలో మారంవారి వీధిలో ఇప్పటికీ ఉంది. సచ్చిదానంద నటన ,రూపం చూస్తే ఎన్‌టిఆర్ గురకొస్తారు. సచ్చిదానంద శాస్త్రి పద్మశ్రీ అవార్డు కూడా అందుకున్నారు. అద్భుతమైన, అనర్గళమైన వాక్పటిమతో, సుశ్రావ్యమైన సంగీత, నాద, తాళ పాండిత్యంతో శ్రోతల్ని రసమాధుర్యంలో ఓలలాడించడంలో శాస్త్రి సిద్ధహస్తులు తెలుగునాట విఖ్యాత హరికథా విద్వాంసులు, ప్రేక్షకులను ఉర్రూతలూగించే మహా కళాకారులు, భాగవతోత్తములు, గొప్ప పండితులు. సచ్చిదానంద శాస్త్రి ప్రతిభకు గుర్తింపుగా కేంద్రప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించింది. అద్దంకికి పద్మశ్రీ దక్కినట్లుగా భావిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణా, ఇతర రాష్ట్రాల్లో 25,000పైగా ప్రదర్శనలు ఇచ్చి అనేకుల ప్రశంసలు, సన్మానాలు అందుకొన్నారు. ఇటీవల కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డును సచ్చిదానంద శాస్త్రి అందు కున్నారు. గురువారం పద్మశ్రీ పురస్కారం పొందిన కోట సచ్చిదానంద శాస్త్రికి సజనసంస్థ పక్షాన పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి,అక్కరాజు శ్రీనివాస రావు, చుండూరి మురళీ సుధాకరరావు తదితరులు అభినందనలు తెలిపారు.

అర్ధాంతరంగా వెళ్లిపోయిన ప్రజాప్రతినిధులు

గణతంత్ర వేడుకల్లో స్పష్టంగా సమన్వయలోపం

ప్రజాశక్తి -ఒంగోలు బ్యూరో

ఎంపీ.. జడ్పీ ఛైర్‌పర్సన్, ఎమ్మెల్యేలు.. అందరూ ఒక్కసారిగా గణతంత్ర వేడుకల ప్రాంగణంలోని ముఖ్యఅతిథుల గ్యాలరీ నుంచి అర్ధాంతరంగా వెళ్లిపోయారు. కలెక్టర్ తన ప్రసంగం కొనసాగిస్తున్న సమయంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. అక్కడున్న అధికారుల్లోనూ దీనిపై ఒకటే చర్చ. ఇలా అందరూ వెళ్లిపోవడంపై ఏదో లోపం జరిగిందనే చర్చ కూడా మొదలైంది. వాస్తవానికి ఈ కార్యక్రమంలో అధికారులకే ప్రాధాన్యత ఉంటుంది. స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి జెండా ఎగురవేయడంతో పాటు జిల్లా అభివృద్ధిపై ప్రసంగిస్తారు. ఇక్కడ అంతా కలెక్టర్‌కే ప్రాధాన్యత ఉంటుంది. ఇక్కడే ప్రజా ప్రతినిధులకూ, అధికారులకూ మధ్య సమన్వయలోపానికి దారితీసింది. ఇదంతా ఏదో అధికారుల కార్యక్రమం అన్నట్లుగానే నిర్వహణ కనిపించింది. ప్రజాప్రతినిధులు కేవలం గ్యాలరీకే పరిమితమవుతారు. అయితే గురువారం నాడు పోలీస్‌పెరేడ్ గ్రౌండులో వివిఐపి గ్యాలరీ ఏర్పాటు చేశారు. జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు, నగర మేయర్ సుజాతతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు వచ్చారు. సుమారు అర గంటపాటు అక్కడే కూర్చున్నారు. అదే సమయంలో కలెక్టర్ దినేష్‌కుమార్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వేదికపై నుంచి ప్రసంగం చదవడం ప్రారంభించారు. ప్రజాప్రతినిధులను పట్టించుకోలేదనే చర్చ కూడా వచ్చింది. ప్రజాప్రతినిధులందరూ వారి గ్యాలరీలోనే కూర్చున్నారు. కేవలం ప్రేక్షకుల్లా అక్కడ ఎక్కువ సేపు కూర్చోలేకపోయారు. తగిన ప్రాధాన్యత లేదనే చర్చ వారిలో వచ్చినట్లు సమాచారం. అందరూ ఒక్కసారిగా లేచి వెళ్లిపోయారు. కలెక్టర్ ప్రసంగం చేస్తున్న వేదిక వెనుక భాగంలో ఎస్పీ, జేసీ, ఎఎస్పీ, ఇతర అధికారులు ఒకరిద్దరున్నారు. వారి పిల్లలు కూడా వేదికపై చేరడం చర్చగా మారింది. ఏదేమైనా వేడుకల్లో అటు ప్రజాప్రతినిధులకూ, ఇటు జిల్లా అధికారులకూ మధ్య సమన్వయలోపం జరిగినట్లుగాచర్చ నడుస్తోంది. పట్టణంలో ఇతర కార్యక్రమాలున్నాయనే పేరుతో అక్కడ నుంచి వెళ్లి పోయారు. ఉత్తమ అధికారుల ఎంపికలోనూ సమన్వయ లోపం జరిగిందంటున్నారు. ఏకపక్షంగానే ఎంపిక చేశారని, తమకు నచ్చినవారికే ప్రశంసాపత్రాలు ఇచ్చారని చెబుతున్నారు.

తేనీటి విందుకు గైర్హాజరు

గురువారం ఉదయం ఒంగోలులో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల నుంచి అర్ధాంతరంగా వెళ్లిపోయిన ప్రజాప్రతినిధులు సాయంత్రం కలెక్టర్ ఇచ్చిన తేనీటి విందుకు కూడా హాజరుకాకపోవడం చర్చనీయాంశమైంది.

పాస్‌పోర్టు పోయినది

నా పేరు బొంత వెంకటేష్‌యాదవ్ నా పాస్‌పోర్టు నెం. Z6368932 గల పాస్‌పోర్టు పోయింది. గిద్దలూరు టౌన్‌లో తేది : 22.01.2023 న నా పాస్‌పోర్టు మిస్ అయినది. కావున నాకు FIR కాపిని నాయందు దయఉంచి నాకు FIR కాపిని ఇవ్వవలసి నదిగా కోరుతున్నాను.

ఇట్లు
తమ విధేయుడు
బి.వెంకటేష్‌యాదవ్
సెల్ నెం.8008143188

డాక్యుమెంటు పోయినది

నా పేరు బొంత వెంకటేష్ యాదవ్ నాకు Sea సర్వీస్ బుక్ CDC (Continuous Dischar Certificate Cum Seafarers Inentity Document) మిస్ అయినది. Sea Man Book Number : MUM 438293 Date of issue : 03.11.2021, Date of Expiry 02.11.2031, Indos Number: 21EM1089 గల నా డాక్యుమెంటు తేది:22-01-2023న గిద్దలూరులో పోయినది. మీరు నాయందు దయ ఉంచి నాకు FIR కాఫి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.
Thonk You Sir

తమ విధేయుడు
బి.వెంకటేష్ యాదవ్
సెల్ నెం.8008143188

టైరు పగిలి ...

ఆటో బోల్తా..మహిళ మృతి

- 21 మందికి గాయాలు
- ఇద్దరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి - పంగులూరు

మహిళా కూలీలతో వెళ్తున్న ఆటోకు టైరు పగలడంతో అదుపుతప్పి బోల్తాకొట్టింది. దీంతో ఓ మహిళ మృతి చెందింది. మరో 21 మందికి తీవ్ర గాయాలయ్యాయి. అందులో ఇద్దరి పరిస్థితి విషయంగా ఉంది. ఈఘటన పంగులూరు మండలం జాగర్లమూడి వారి పాలెం సమీపంలోని జాతీయ రహదారి సర్వీసు రోడ్డులో గురువారం చోటు చేసుకుంది. ఈఘటనలో నంబూరి రంగమ్మ (65) అనే వృద్ధురాలు మృతిచెందింది. రేణింగవరం ఎస్ఐ కథనం ప్రకారం... మండలంలోని జాగర్లమూడి వారిపాలెం దళిత, గిరిజన కాలనీలకు చెందిన సుమారు 25 మంది కూలీలు గత మూడు రోజులుగా ఆటోలో ముండ్లమూరు మండలం తమ్మలూరు గ్రామానికి

తీవ్రంగా గాయపడిన నాగమణి

మిరపకాయల కోతకు వెళ్లి వస్తున్నారు. రోజులాగే గురువారం కూడా పనులు ముగించుకొని ఇంటికి వస్తున్నారు. ఆటో గ్రామానికి అతీ సమీపంలోకి వచ్చిన సమయంలో వెనుక టైరు పగిలిపోవడంతో అదుపుతప్పి బోల్తాకొట్టింది. ప్రమాదాన్ని గుర్తించిన కాలనీవాసులు పరుగున వచ్చి క్షతగాత్రులను లేవదీశారు. క్షతగాత్రులను 108 వాహనాల్లో కొందరికి అద్దంకికి, మరికొందరిని ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. నంబూరు రంగమ్మ, పొన్నూరు రామతీర్థం , మరో మహిళను ఒంగోలు తరలిస్తుండగా మార్గ మధ్యలోనే నంబూరి రంగమ్మ మృతిచెందింది. పొన్నూరు రామతీర్థం పరిస్థితి విషమంగా ఉంది. అద్దంకి ప్రభుత్వాసుపత్రికి 18 మందిని తరలించారు. అందులో కల్లూరి నాగమణి పరిస్థితి విషయమంగా ఉండటంతో ఆమెను కూడా ఒంగోలు రిమ్స్ కు తరలించారు. ఘటనా స్థలాన్ని రేణింగవరం ఎస్క్మి తిరుపతిరావు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తున్నారు.

ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆరా

ఆటో ప్రమాదం గురించి తెలుసుకున్న అద్దంకి అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ రేణింగవరం ఎస్ఐ. తిరుపతిరావుతో చరవాణి ద్వారా మాట్లాడారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది, క్షతగాత్రుల కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పొగాకు బ్యారెన్ దగ్ధం

ప్రజాశక్తి- అద్దంకి

ప్రమాదవశాత్తు చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో ఓ పొగాకు బ్యారెన్ గద్ధమైంది. ఈ ఘటన మండలములోని తిమ్మాయపాలెంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఉప్పుటూరి రామాంజనేయులు బ్యారెన్‌లో అధిక వేడి కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో మంటలు చెలరేగాయి. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు అగ్నిమాపక కేంద్రం అధికారులకు సమాచారం అందించారు. అగ్నిమాపక కేంద్రం అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.2 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు.

సంతనూతలపాడు రూరల్ : మండలంలోని కామేపల్లివారిపాలెంలో ప్రమాదవశాత్తు పొగాకు బ్యారన్ దగ్ధమైంది. గ్రామంలోని నల్లూరి బ్రహ్మయ్య పొగాకు బ్యారన్‌లో పొగాకు కర్ర జారి మొద్దు గొట్టంపై పడటంతో మంటలు చెలరేగాయి. దీంతో బ్యారన్ పూర్తిగా అగ్నికి ఆహుతయింది. ఈ ప్రమాదంలో సుమారు రూ.5 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేశారు. ఒంగోలు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించి మంటలు అదుపు చేశారు.

బహుమతులు అందజేస్తున్న వరదారెడ్డి

బహుమతులు అందజేత

ఒంగోలు కలెక్టరేట్ : సంక్రాంతి పండుగ సందర్భంగా దేవదాయ ధర్మదాయ శాఖ, కొప్పోలు ఊరచెరువు ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు, మహిళలకు ముగ్గులు, రైతులకు ట్రాక్టర్ ట్రక్కులతో రివర్స్ పోటీలు నిర్వహించారు. విజేతలకు రిపబ్లిక్‌డే సందర్భంగా గురువారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ డి. వరదారెడ్డి, సిబ్బంది శ్రీనివాసరారెడ్డి, దివి రామయ్య, ఉపాధ్యాయులు వీరరాఘవులు, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా కోడూరి

పర్చూరు : టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పర్చూరుకు చెందిన కోడూరి శేషబ్రహ్మాచారి నియమితు లయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చంనాయుడు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రకటించారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

సూపరింటెండెంట్ పోలీస్ మలికా గార్గ్, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జిల్లాను ప్రగతి పథంలో నడిపించటానికి అందరూ వారి వంతు సహకారాన్ని అందించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు బాలినేని శ్రీనివాస రెడ్డి, టిజెఆర్ సుధాకర్ బాబు, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.భారతి, జిల్లా ఎస్‌పి మలికాగార్గ్, సంయుక్త కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్, ఎఎస్‌పి నాగేశ్వరరావు, డిఆర్ఒ బి.చినఓబులేసు, జిల్లా అధికారులు, ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంకొల్లులో ఆమంచి సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ ఇంకొల్లు పట్టణంలో తొలిసారిగా గురువారం సుడిగాలి పర్యటన చేశారు. తొలుత భీమవరం పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు ఆమంచికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమంచి ఇంకొల్లు సినిమాహాలు సెంటర్‌లో మహనీయుల విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండాచెట్టు వద్ద ముస్లీం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. వాసవీక్లబ్ ఇంకొల్లు ఆధ్వర్యంలో 300 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆమంచి అంబేద్కర్ నగర్, అంకమ్మ కాలనీ, బండ కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంపిపి సౌత్ స్కూలులో నాడు-నేడు పనులను పరిశీలించారు. స్టాలిన్‌పేటలో అనారోగ్యంతో బాధపడుతున్న వలేరు పెద్దయ్యను పరామర్శించారు. అంబేద్కర్ నగర్‌లో యువకులతో కాసేపు సరదాగా వాలీబాల్ ఆడాడు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బండారు అనూష రాజ్‌కుమార్, వైసిపి మండల కన్వీనర్ బండారు ప్రభాకర్‌రావు, ఇంకొల్లు సర్పంచి ఏజర్ల ప్రసన్న సైమన్,

ఆమంచిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

మాజీ సర్పంచి డాక్టర్ బోడాల శ్యాంసుదర్, పావులూరు నాయకులు పులఖండం వెంకారెడ్డి, భీమవరం నాయకులు స్వామి, పర్చూరు ఎఎంసి చైర్మన్ జువ్వా శివరాం, కారంచేడు ఎంపిపి నీరుకట్టు వాసుబాబు, కోఆప్షన్ సభ్యులు షేక్ సుబాని, ముల్లా నూర్ అహ్మద్, చిన్ని పూర్ణారావు, గాదె సుబ్బారెడ్డి, పొదిలి రాఘవ, చలమయ్య, సుబ్బాయమ్మ, సుబ్బారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ఉన్న నిందితుడు

మద్యం విక్రేతలు అరెస్టు

43 బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి -చీరాల

అక్రమ మద్యం విక్రయాలపై ప్రజాశక్తి దినపత్రిలో గోవాటు చీరాల అనే శీర్షికతో ఓ కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి సెబ్ అధికారులు స్పందించారు. బెల్టు షాపులపై గురువారం దాడులు నిర్వహించారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సెబ్ సిఐ సోమయ్య మాట్లాడుతూ మండల పరిధిలో పిట్టు వారిపాలెం, వాడరేవు పరిసర ప్రాంతాలలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పిట్టువారి పాలెం, వాడరేవు గ్రామాల్లో మద్యం విక్రయిస్తున్న కొరిచిపాటి యేసుబాబు, పిక్కి ఆనంద్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 23 రాయల్ ప్యాలెస్ ప్రీమియం బ్రాందీ బాటిళ్ల,వైట్ హాల్ ప్రీమియం 20 బాటిళ్ల కలిపి మొత్తం 43 బాటిళ్ల, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో సెబ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అత్యాధునిక పరికరాలతో ..

అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పిటల్

- ఎమ్‌డిగా భరత్‌కు బాధ్యతలు
- 28న ప్రారంభోత్సవం
- వరికూటి అమృతపాణి

ప్రజాశక్తి చీరాల

అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పిటల్‌ను అత్యాధునిక వైద్య పరికరాలతో చీరాల ప్రాంత వాసులకు అందుబాటులోకి తీసుకువచ్చి నూతన హంగులతో ప్రత్యేక కంటి వైద్య నిపుణులతో ప్రారంభించనున్నట్లు వైసిపి రాష్ట్ర కార్యదర్శి,డాక్టర్ వరుకూటి అమృతపాణి తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ అమృత పాణి మాట్లాడారు. ఈనెల 28న అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పిటల్‌ను అత్యఆధునిక వైద్య పరికరాలతో ప్రజలకు అందుబాటులో తీసుకొస్తున్నట్లు తెలిపారు. చీరాల పరిసర ప్రాంత వాసులు గుంటూరు విజయవాడ వంటి దూర

మాట్లాడుతున్న వరికూటి అమృతపాణి

ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే ఆధునిక వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. సేవా దక్పథంతో నూతనంగా ప్రారంభిస్తున్న అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తన కుమారుడు భరత్‌ను ప్రజలకు పరిచయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గోసాల ఆశీర్వాదం, నలతోటి బాబూరావు ,పి కొండయ్య ,లక్ష్మీ నరసయ్య, కమలాకర్ పాల్గొన్నారు.

విజయ్‌గుప్తాకు పద్మశ్రీ పురస్కారం

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

విజయ్‌గుప్తా

తన పరిశోధనలతో మత్స్య కారుల జీవితాల్లో వెలుగులు నింపి దేశంలో నీలి విప్లవానికి దోహద పడిన మత్స్యసాగుల పరిశోధకుడు, జీవ శాస్త్రవేత్త మోదడుగు విజయ్‌గుప్తాకు పద్మశ్రీ పురస్కారం దక్కింది. బాపట్లలో 1939 ఆగష్టు 17న జన్మించిన విజయ్ గుప్తా బాపట్ల ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్-ఎల్‌సి వరకు చదివారు.అనంతరం గుంటూరులో బిఎస్‌సి, ఎంఎస్‌సి డిగ్రీ అందుకున్నారు. అనంతరం చీరాల కళాశాలలో కొంతకాలం అధ్యాపకునిగా పనిచేసారు. తర్వాత అస్సాం రాష్టంలోని సిమ్‌సాగర్ కళాశాలలో జంతు శాస్త్ర శాఖాధిపతిగా పనిచేశారు. అక్కడే పిహెచ్‌డి చేశారు. ఆసమయంలో పరిశోధనలపై దష్టి సారించారు. కలకత్తాలో ఫిషరీస్ రీసెర్చ్‌లో చేరారు. తన పరిశోధనల్లో భాగంగా ప్రత్యక్ష అధ్యయనం చేసేందుకు స్వయంగా రైతుల చేపల చెరువుల వద్దకు వెళ్ళి, చెరువు గట్ల పైనే పరిశోధనలు ప్రారం భించారు. రైతుల అవసరాలు, సమస్యలు అవగాహన చేసుకొని అందుకు అనుగుణంగా తన పరిశోధనలు కొన సాగించారు. అధికోత్పత్తి వల్లనే చేపల రైతులకు గిట్టుబాటు అవుతుందని గ్రహించి, ఆ దిశగా ప్రయోగాలు చేసి, రెండు కొత్త రకాల చేపలను రిబ్బన్ ఫిషెస్ పేరుతో ఉత్పత్తి చేశ్శారు. రైతులు వీటిని పెంచడం ద్వారా ఒకటిన్నర నుంచి 3,5 టన్నుల వరకు అధిక దిగుబడి వచ్చింది. విజయ్‌గుప్తా వ్యవసాయ పరిశోధన మండలి తరపున మత్స్య సాగుకు అందించిన అపురూపమైన సేవలను ఐక్యరాజ్య సమితి గుర్తించి ఆయనకు మత్స్య శాస్త్ర నిపుణుడిగా ప్రపంచ దేశాలకు మరింత కషి జరిపేందుకు పరిశోధనలు చేసి ఫలాలను రాబట్టడానికి అవకాశం కల్పించింది. ఈమేరకు కన్సల్టేటివ్ గ్రూపు ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చి (పెనాంగ్,మలేసియా) అధ్వర్యంలోని మత్స్య పరిశోధన సంస్థ వరల్డ్ ఫిష్ కు అసిస్టెంట్ డైరక్టరుగా పని చేసిన విజయ్‌గుప్తా పదవీవిరమణ చేసారు.హైదరాబాద్‌లో స్థిరపడ్డారు.

విజయ్‌గుప్తా కు 2005 లో "వరల్డ్ ఫుడ్ ప్రైజ్" లభించింది. తక్కువ వ్యయంతో మంచినీటి చేపల వ్యవసాయం గురించి చేసిన అభివద్ధికి గానూ ఈ బహుమతి లభించింది. ఈ అవార్డు అందుకున్న 6వ భారతీయుడు, తొలి ఆంధ్రుడిగా గుప్తా గుర్తింపు పొందారు.2015 ఆగస్టులో కొరియా శాంతి బహుమతిని అందుకున్నారు. విజయ్‌గుప్తా సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణా కోటాలో పద్మశ్రీ పురస్కారం ప్రకటించింది.

అవార్డులు అందుకుంటున్న ఉద్యోగులు

ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు

ప్రజాశక్తి - పంగులూరు.

మండల పరిధిలో 14 మంది ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు వచ్చాయి. రిపబ్లిక్ డే సందర్భంగా బాపట్లలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదుగా వారు అవార్డులు అందుకున్నారు. అవార్డులు అందుకున్న వారిలో పంచాయతీరాజ్ ఎఇ రామ్ కుమార్, సర్వేయర్ వినోద్ బాబు , కోటపాడు సర్వేయర్ హరిబాబు, బయట మంజులూరు సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ పద్వీ, బయట ముంజులూరు ఇంజినీరింగ్ అసిస్టెంట్ జయరాజ్, ఆరికట్ల వారిపాలెం పంచాయతీ సెక్రటరీ కపానిధి, పంగులూరు ఎనర్జీ అసిస్టెంట్ రమేష్, కోటపాడు విఆర్ఒ బుల్లయ్య , పంగులూరు -1 సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ విజయ్ కుమార్, ముప్పవరం మహిళా పోలీస్ అనంతలక్ష్మి, ముప్పవరం సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీసాయి చరణ్, హెల్త్ అసిస్టెంట్ మరియమ్మ, చందలూరు అగ్రికల్చర్ అసిస్టెంట్ లక్ష్మిప్రియ, వెటర్నరీ అసిస్టెంట్ బందెల పద్మనాభరావు ఉన్నారు.

ఉత్తమ అవార్డు అందుకుంటున్న అనురాధ

ఉత్తమ వెల్ఫేర్ అసిస్టెంట్‌గా అనురాధ

రేపల్లె : రేపల్లె మున్సిపాలిటీ పరిధిలోని 24వ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న కిలారు అనురాధ ఉత్తమ వెల్ఫేర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు. గణతంత్రదినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎస్‌పి వకుల్ జిందాల్ చేతుల మీదుగా అనురాధ ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, వార్డు కౌన్సిలర్ బేతపూడి కోటేశ్వరరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్. మణిలాల్ సచివాలయ ఉద్యోగులు అనురాధను అభినందించారు.

ఉత్తమ లైన్‌మెన్‌గా నాగరాజు

నిజాంపట్నం : నిజాంపట్నం విద్యుత్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్న చింతల చిన్ననాగరాజు ఉత్తమ లైన్‌మెన్‌గా ఎంపికయ్యాడు. అందులో భాగంగా గణతంత్ర దినోత్సవం ఉమ్మడి గుంటూరు జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ ఏ.మురళీకష్ణ యాదవ్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా నాగరాజుకు పలువురు అధికారులు అభినందనలు తెలిపారు.

ఉత్తమ అవార్డు అందుకుంటున్న అమర్ నాథ్

ఉత్తమ ఎఎస్ఒగా అమర్‌నాథ్

అద్దంకి : అద్దంకిలో ఎఎస్ఒగా విధులుగా నిర్వహిస్తున్న ఆర్.అమర్‌నాథ్, ఎంఆర్ఐ జవిఎస్. రామారావు ఉత్తమ అధికారులుగా ఎంపికయ్యారు. గణతంత్రం దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీల ధర్నా

నిజాంపట్నం : అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద గురువారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్, మాట్లాడుతూ రెండు నెలలు నుంచి వేతనాలు లేక అంగన్‌వాడీలు అవస్థలు పడు తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు లేవని తెలిపారు. విద్యుత్, నీటి సౌకర్యం కూడా లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిం చక పోగా ఫేస్ యాప్ పేరుతో వారిని ఇబ్బందులకు గురిచేయడం దారుణమని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద్ర ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. వేతనంలో సగం పింఛను గా ఇవ్వాలన్నారు. హెల్పర్లకు ప్రమోషన్లు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలన్నారు. పెడింగ్‌లో ఉన్న టిఎ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించక పోతే ఫిబ్రవరి 6 న రాష్ట్రంలోని ప్రాజెక్టు ఆఫీసుల వద్ద ధర్నా నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పల్లపట్ల ప్రాజెక్టు అధ్యక్షురాలు వై.మేరీమణి, ఎన్.కష్ణకుమారి,కె. రత్నకుమారి, బేబిరాణి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : మోపిదేవి

ప్రజాశక్తి - నిజాంపట్నం

స్థానికులతో మాట్లాడుతున్న మోపిదేవి

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే వైసిపి ప్రభుత్వం లక్ష్యమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు తెలిపారు. మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో సర్పంచి రవి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోపిదేవి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సిఎం జగన్ మోహన్ రెడ్డి నూరు శాతం అమలు చేసినట్లు తెలిపారు. నవరత్నాలు పథకం అమలుతో జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోపిదేవి హరనాథ్ బాబు, జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య, ఎంపిడిఒ ఎన్.నాగలక్ష్మి, తహాశీల్దారు ఎం.శిరీష, ఎంపిటిసిలు, సర్పంచులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇంకొల్లులో నేత్రదానం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ప్రముఖ వైద్యులు డాక్టర్ కొడాలి ధర్మానందరావు కుమారుడు ప్రభాకర్ గురువారం మృతి చెందారు. ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు నేత్రాలను దానం చేశారు. రోటరీ అవయవదాన కమిటీ సభ్యులు జెట్టి వెంకటేశ్వర్లు, సోమేపల్లి రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో శంకర కంటివైద్యశాల వైద్యులు ఇంకొల్లు వచ్చి ప్రభాకర్ కార్నియాలను సేకరించారు. నేత్రదానం చేసినందుకు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు భవనం అంజిరెడ్డి, కరి కమలేశ్వరరావు, కోశాధికారి వి. శ్రీమ న్నారాయణ ధర్మానందరావు దంపతులను అభినందించారు.

జిల్లా ప్రగతిలో యువత భాగస్వాములు కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

లబ్ధిదారులకు వాహనాలు అందజేస్తున్న కలెక్టర్

జిల్లా ప్రగతిలో యువత భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె. విజయకష్ణన్ తెలిపారు. 74వ గణతంత్ర వేడుకలు పోలీసు కవాతు మైదానంలో గురువారం కన్నుల పండుగగా జరిగాయి. డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో వాహనాలు, యూనిట్లను లబ్ధిదారులకు కలెక్టర్ పంపిణీ చేశారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివద్ధి చెందాలని కోరారు. రాష్టంలో ఎక్కడాలేని విధంగా రూ 8.51 కోట్ల విలువైన 121 వాహనాలను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. డిఆర్‌డిఎ, పరిశ్రమల శాఖ, బ్యాంకు అధికారులు సమన్వయంతో పెద్ద ఎత్తున యూనిట్ల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం 18 మంది మత్స్యకారులకు ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన కింద రూ.54 లక్షల విలువైన వాహనాలు, వివిధ రకాల యూనిట్లను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు, డిఆర్ఒ కె. లక్ష్మీశివజ్యోతి, డిఆర్‌డిఎ పీడీ బి. అర్జునరావు, మత్స్యశాఖ జేడీ పి. సురేష్, పరిశ్రమల శాఖ జిఎం మదన్మోహన్, ఎల్‌డిఎం కష్ణానాయక్, బ్యాంకు అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. **కర్లపాలెం :** వైఎస్ఆర్ క్రాంతి పథకం బడుగు బలహీన వర్గాలకు జీవనోపాధి కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్ క్రాంతి పథం సహకారంతో బడుగు బలహీన వర్గాల జీవనోపాధికి గ్రౌండింగ్ మేళా నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. అనంతరం కర్లపాలెం మండలానికి చెందిన ఎస్సీ, ఎస్‌టి లబ్ధిదారులకు జగనన్న బడుగు వికాసం క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో రెండు కారులు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో నాలుగు కారులు ,ఇండియన్ బ్యాంక్ వారికి సహకారంతో ఒక కారు అందజేశారు. 45 శాతం సబ్సిడీతో కోటి రూపాయల విలువైన కార్లను కలెక్టర్ విజయ్ కష్ణన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన (పిఎంఇజిపి) క్రింద 35 శాతం బ్సిడీతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంకు వారి సహకారంతో పిండిమర ,సెంట్రింగ్ యూనిట్, టెంట్ హౌస్ ,డిజే బాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. అర్జున్‌రావు, ఏరియా కోఆర్డినేటర్ ఎ.లక్ష్మణాచారి, ఎపిఎం ఎన్. శ్రీనివాసులు రెడ్డి, సిసిలు పూర్ణచంద్రరావు, శివ కోటేశ్వరరావు, లక్ష్మీ సోమేశ్వరి, మండల సమైక్య అధ్యక్షురాలు సిహెచ్.ధనలక్ష్మి , విఒఎలు పాల్గొన్నారు.

ఎట్ హోంలో పాల్గొన్న కలెక్టర్, ఎస్‌పి, జేసీ

ఉత్సాహంగా 'ఎట్ హోం'

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా తన బంగ్లాలో కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ గురువారం సాయంత్రం నిర్వహించిన "ఎట్ హోం" కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంగీత కచేరి ఆకట్టుకుంది. చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. చిన్నారులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారులు జూపూడి ప్రభాకర్‌రావు, ఎస్పీ మలికాగర్గ్, సంయుక్త కలెక్టర్ ఎం.అభిషిక్త్‌కిషోర్ దంపతులు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ దంపతులు, డి.ఆర్.ఓ. బి.చిన్న ఓబులేసు, కనిగిరి, ఒంగోలు ఆర్డీవోలు సందీప్ కుమార్, విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

టాలెంట్ హంట్‌లో పాల్గొన్న సంస్థ ప్రతినిధులు

టాలెంట్ హంట్‌కు విశేష స్పందన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగులుప్పలపాడు మండలం చేకూరపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో డాక్టర్ సుధాకర్ ఫౌండేషన్ సహకారంతో గురువారం టాప్‌గ్రో ఫెర్టిలైజర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ హంట్‌కు 2023కి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి.. బహుమతులు అందజేశారు. కార్యక్ర మంలో టాప్‌గ్రో సంస్థ రీజనల్ మేనేజర్ బి.నాగరాజు, అకౌంట్ మేనేజర్, ప్రధానోపాధ్యాయుడు కె.నరసింహారావు పాల్గొన్నారు.


బత్తుల కుమార్తెను ఆశీర్వదిస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి

డాక్టర్ బత్తుల కుమార్తెకు 'సజ్జల' ఆశీర్వాదం

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ బత్తుల సుప్రజ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి కుమార్తె సాయి శివాని వివాహం సందర్భంగా గురువారం రాత్రి శింగరాయకొండలోని వారి నివాసంలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వధువు సాయిశివానిని ఆశీర్వదించారు.

బస్సు యాత్రను జయప్రదం చేయండి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ పిలుపు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రత్యేక హెూదా, విభజన హామీలను అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బస్సు యాత్ర గురువారం ఒంగోలు రానుందని, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర కమిటీ సమావేశం బుధవారం నగర కార్యదర్శి హేమంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ బస్సు యాత్రలో విద్యార్థి, యువజన సంఘాలతో పాటు 20 సంఘాల నాయకులు పాల్గొంటున్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి, ప్రత్యేక హెూదా సాధన కోసం జరుగుతున్న ఈ యాత్ర గురువారం సాయంత్రం ఐదు గంటలకు వస్తుందన్నారు. ప్రకాశం జిల్లాలోని వివిధ పార్టీల నాయకులు, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల నాయకులు బస్సు యాత్రకు సంఘమిత్ర హాస్పిటల్ వద్ద స్వాగతం పలకాలని ఆయన కోరారు. సమావేశంలో నగర అధ్యక్షులు శశాంక్, వెంకటేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వినోద్

ప్రజాస్వామ్య హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వాలు

సిఐటియు జిల్లా నాయకులు కొండారెడ్డి

ప్రజాశక్తి-వెలిగండ్ల

ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధాన నిర్ణయాలను తిప్పికొట్టాలని సిఐటియు జిల్లా నాయకులు జివి కొండారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలో సిఐటియు మండల సమన్వయ కమిటీ వర్క్ షాప్ సమావేశం గురువారం సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ సిఐటియు అనుబంధ రంగాల కార్మికులందరూ పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.మహేష్, మండల సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు కె.ఎస్తేరమ్మ, రాయల మాలకొండయ్య, వివిధ రంగాల బాధ్యులు రాయల రమాదేవి, బుర్ర రత్నమ్మ, కె.వరలక్ష్మి, కె.నాగేశ్వరి, మండల జెవివి సభ్యులు పగడాల చక్రిరావు, ఎం.మనోహర్, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, ఎం.రాణి, కె.లక్ష్మి, కరుణరాణి, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

పిసిపల్లి: ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేస్తున్న వారందరికీ నెల మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలని, స్కీమ్ వర్కర్లకు ప్రతి నెలా రెగ్యులర్‌గా జీతాలు చెల్లించాలని సిఐటియు జిల్లా నాయకులు జివి.కొండారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పిసిపల్లి మండల సిఐటియు సమావేశం విజయకుమారి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సఫలారెడ్డి, బుజ్జి, ఆదిలక్ష్మి, దశరథ, నాగార్జున, రత్నకుమారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బడుగు వెంకటేశ్వర్లు, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు కొండారెడ్డి

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి: యుటిఎఫ్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

సమస్యలపై ప్రజా గొంతుకలుగా ప్రశ్నించే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పి.బాబురెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం.వెంకటేశ్వరరెడ్డిని గెలిపించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఓ.వీరారెడ్డి కోరారు. గురువారం దోర్నాలలో జరిగిన సభలో ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తున్న ఉద్యమ అభ్యర్థులైన పి బాబురెడ్డి, ఎం వెంకటేశ్వరరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత మూడున్నర ఏళ్లుగా విద్యారంగంలో అనేక సమస్యలు, సంక్షోభాలు ఎదురయ్యాయని తెలిపారు. యూనివర్సిటీలకు నిధులు, నియామకాలు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విలీనాన్ని తీసుకొస్తే కేవలం పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమే చట్టసభల్లో పోరాడారని తెలిపారు. కార్యక్రమంలో యూటిఎఫ్ మండల అధ్యక్షుడు ముద్దు నాగేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టి ప్రభాకర్, సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు డికెఎం రఫీ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె రఘురాం, యూటిఎఫ్ సభ్యులు శ్రీకాంత్, కాశీరాములు, మహంతా నాయక్, రామకృష్ణానాయక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీరారెడ్డి


వధూవరులను ఆశీర్వదిస్తున్న బూచేపల్లి

వధూవరులకు 'బూచేపల్లి' ఆశీర్వాదం

ప్రజాశక్తి-దరిశి

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ యరమల మధుసూదనరెడ్డి-ప్రవల్లికల వివాహానికి జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దరిశి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట షేక్ కార్పోరేషన్ డైరెక్టరు డాక్టరు ఎస్ఎం బాషా, దరిశి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కీసరి రాంభూపాల్‌రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ కెవిరెడ్డి, వైఎస్‌ఎంపిపి సోము దుర్గారెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, బాపిరెడ్డి, దేవదానం ఉన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని బూదవాడ పంచాయతీ పరిధిలోని మర్రిచెట్లపాలెం గిరిజన కాలనీలో రూ.20 లక్షలతో నిర్మించే సైడు కాల్వల నిర్మాణపనులకు ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు గురువారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమాశ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ వేమా శ్రీనివాసరావు, సర్పంచ్ జె మరియమ్మ, ఎంపిటిసి సిహెచ్ సుశీల పాపిరెడ్డి, వైసిపి నాయకులు సత్యనారాయణ, సంజీవరెడ్డి, ఏఈ వీరాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

జాతీయ నేతల విగ్రహాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-దరిశి

తాళ్ళూరులో గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఇడమకంటి లక్ష్మిరెడ్డి తాళ్ళూరులో ప్రభుత్వ వైద్యశాల వద్ద ఏర్పాటుచేసిన మాజీ రాష్ట్రపతి డాక్టరు అబ్దుల్ కలాం, భారతరత్న మదర్‌థెరిస్సా, అమరజీవి పొట్టి శ్రీరాములు, టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహాలను గురువారం మద్దిశెట్టి రవీంద్ర ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి, వైఎస్ఎంపిపిలు ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, ప్రియాంకనాగార్జునరెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ ఇడమకంటి వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిడిఒ యువకీర్తి, తహశీల్దారు రామ్మోహన్‌రావు, ఎంఇఒ సుబ్బయ్య, పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్‌పర్సన్‌కు మాగుంట సత్కారం

ప్రజాశక్తి-కొండపి

కొండపి మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గొగినేని శారదను ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి శాలువాతో సత్కరించారు. గురువారం నాడు ఒంగోలులోని రాంనగర్3వ లైన్‌లోని ఉంటున్న కొండపి మండల పార్టీ వైసిపి అధ్యక్షులు గొగినేని వెంకటేశ్వర్లు , ఏయంసి చైర్మన్ శారద నివాసానికి వెళ్లి అభినందనలు తెలియచేశారు. అనంతరం ఏయంసి ఇంట్లో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.

కొండపి ఎంపిడిఒకు ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి-కొండపి

ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన కొండపి యంపిడివో ఎల్.బ్రహ్మయ్యకు ఉత్తమ ఎంపిడివోగా అవార్డు వచ్చింది. గురువారం ఒంగోలులో కలెక్టర్ ద్వారా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఉత్తమ అవార్డు వచ్చిన యంపిడివోకు మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

గణతంత్ర దినోత్సవం సందర్భంగా శింగరాయకొండ పంచాయతీ కార్మికులకు దుస్తులు, నిత్యావసర వస్తువులను సర్పంచ్ తాటిపర్తి వనజ గురువారం పంపిణీ చేశారు. మండల తహశీల్దార్ ఉషాతో కలిసి పోలీస్‌స్టేషన్ జంక్షన్ వద్ద ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో సెక్రటరీ శరత్‌బాబు పాల్గొన్నారు.

'సర్వే' శకటానికి మొదటి బహుమతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లాలోని వివిధ శాఖలలో అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వ్యవసాయం-ఎ.పి.ఎం.ఐ.పి.-ఉద్యానవనశాఖ, పశుసంవర్ధక శాఖ, గృహ నిర్మాణం, రెవెన్యూ-రీసర్వే-రీ సెటిల్మెంట్, జిల్లా వైద్య ఆరోగ్య, శాఖ సర్వే-ల్యాండ్ రికార్డ్స్, పాఠశాల విద్య-సమగ్ర శిక్ష, డ్వామా, డి.ఆర్.డి.ఎ., పౌరసరఫరాల శాఖలు ఈ శకటాలను ప్రదర్శించాయి. సర్వే, వ్యవసాయ, గృహ నిర్మాణ శాఖలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు పొందాయి. ఆయా శాఖ అధికారులకు కలెక్టర్, ఎస్పీలు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు.

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు సన్మానం

దేశ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి, కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్.పి మల్లికగర్గ్, జాయింట్ కలెక్టర్ శ్రీ ఎం.అభిషిక్త్ కిషోర్ ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబసభ్యుల యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబసభ్యులను సన్మానిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

దేశభక్తి భావాన్ని పెంపొందించేలా పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఒంగోలు జవహర్ నవోదయ విద్యాలయ, శ్రీ సూర్య విద్యానికేతన్, గిరిజన సంక్షేమ శాఖ విద్యార్థులు, డ్రీమ్స్ హైస్కూలు, బిట్రగుంట కెజిబివి, ఒంగోలు బండ్లమిట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నారాయణ హైస్కూలు, మార్కాపురం జడ్పీ హైస్కూలు విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలలో ఒంగోలు బండ్లమిట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల(బాలికలు) శ్రీ సూర్య విద్యానికేతన్, నారాయణ హైస్కూలు విద్యార్థులు నిలిచారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్ళు ఆకట్టుకున్నాయి. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన 322 మంది అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అందజేశారు. వీరిలో వెలుగొండ స్పెషల్ కలెక్టర్ ఎస్.సరళా వందనం, ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావుతో పాటు వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

'ఘన'తంత్ర దినోత్సవ వేడుకలు

మారం వెంకారెడ్డికి ప్రశంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్

మారం వెంకారెడ్డికి ప్రశంసాపత్రం అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

శ్రీయోగి వేమన రెడ్లసేవాసమితి రామతీర్థం అధ్యక్షులు,మద్దిపాడు ఏఎంసి మాజీ ఛైర్మన్ మారంవెంకారెడ్డి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ ద్వారా గురువారం ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మారం వెంకారెడ్డి మాట్లాడుతూ ప్రశంసాపత్రం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టడానికి మరింత కృషి చేస్తానని తెలిపారు.

ఎంవిఐ రవికుమార్‌కు ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి-దరిశి

దరిశి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ పి.రవికుమార్ కలెక్టర్ దినేష్‌కుమార్ ద్వారా గురువారం ఉత్తమ అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు. సేవలకు గుర్తింపుగా ఉత్తమ అవార్డు పొందినట్లు రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్‌ను కార్యాలయ సిబ్బంది అభినందించారు.

విద్యుత్ ఏఈ శ్రీనివాస్‌కు అవార్డు

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి విద్యుత్ ఏఈ వి.శ్రీనివాసరావు నాన్ మానటరీ అవార్డు అందుకున్నారు. గురువారం విజయవాడలో విద్యుత్‌సౌధాలో జరిగిన కార్యక్రమంలో విద్యుత్ ఏఈగా అందించిన సేవలకు గుర్తింపుగా శ్రీనివాసరావు టీమ్‌కు ఏపిసిపిడిసిఎల్ సిఎండి పద్మజనార్ధనరెడ్డి చేతుల మీదుగా అవార్డు అందజేశారు. ఈ సంధర్భంగా విద్యుత్ ఏఈ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తమ సేవలకు గుర్తింపుగా అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. చీమకుర్తి మండలంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

దొనకొండ లైన్‌మెన్ రాజ్‌కుమార్‌కు..

దొనకొండ: స్థానిక విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో లైన్‌మెన్‌గా పనిచేస్తున్న టి.రాజ్‌కుమార్ చేసిన సేవలకు గానూ ప్రభుత్వం నుంచి ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. ఒంగోలు విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎస్‌సీ సత్యనారాయణ ద్వారా గురువారం ఉత్తమ అవార్డు అందుకున్నారు.

108 ఈఎంటికి..

శింగరాయకొండ: శింగరాయకొండ 108లో పని చేస్తున్న ఈఎంటి దార సౌజన్య ఉత్తమ ఈఎంటి అవార్డును కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందుకున్నారు. 108లో ఈ ప్రాంతంలో మంచి సేవలు అందించినందుకు ఈ అవార్డు వచ్చింది.

వ్యవసాయ విస్తరణ అధికారికి..

పిసిపల్లి: మండలం ఇన్‌ఛార్జి వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి జి.వెంకటస్వామి ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారిగా కలెక్టర్ ద్వారా ప్రశంసాపత్రాన్ని గురువారం అందుకున్నారు. వ్యవసాయశాఖ సిబ్బంది, మండలంలోని రైతులు ఆయనకు అభినందనలు తెలిపారు.

పొన్నలూరులో..

పొన్నలూరు: ఎంపిడిఓ కార్యాలయంలో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ కె.శ్రీనివాసులు, పాతసింగరబొట్లపాలెం పంచాయతీ కార్యదర్శి యు.సుబ్రమణ్యం కలెక్టర్ ద్వారా ఉత్తమ అవార్డులను అందుకున్నారు. దీంతో వారిని ఎంపిడిఓ పి.రత్నజ్యోతి, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది అభినందించారు.

ఉత్తమ ఎంపిడిఒగా సుకుమార్

వెలిగండ్ల: ఒంగోలులో కలెక్టర్ దినేష్‌కుమార్ ద్వారా ఉత్తమ ఎంపిడిఒ అవార్డును ఎంపిడిఒ తాతపూడి సుకుమార్ గురువారం అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న ఎంపిడిఓకు వెలిగండ్ల మండలంలోని పలువురు అధికారులు, రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో..

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఒంగోలులోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి మల్లికగర్గ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎఎస్‌పిలు కె.నాగేశ్వరరావు(అడ్మిన్), ఎస్.వి.శ్రీధర్(క్రైం), అశోక్‌బాబు(ఎఆర్), డిఎస్‌పిలు బి.మరియదాసు, రామక్రిష్ణ, వెంకటేశ్వరరావు, డిపిఒ ఎఓ యం.సులోచన, ఇన్‌స్పెక్టర్ కె.వి.రాఘవేంద్ర, దేవప్రభాకర్, ఆర్ఐ హరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా న్యాయస్థాన ప్రాంగణంలో..

రాజ్యాంగం దేశంలోని ప్రతి ఒక్క పౌరుడికీ సమాన అవకాశాలు కల్పించిందని, ప్రతి ఒక్కరూ తమకు సంక్రమించిన హక్కులు, బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి పేర్కొన్నారు. గురువారం జిల్లా న్యాయస్థాన ప్రాంగణంలో రిపబ్లిక్‌డే సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ చట్టం పట్ల అందరూ సమానమేనన్నారు. కార్యక్రమంలో అదనపు న్యాయమూర్తులు ఆర్.శివకుమార్, ఎం.సోమశేఖర్, ఆర్.శరత్‌బాబు, డి.లమ్మన్న రాజా, సీనియర్ సివిల్ న్యాయమూర్తులు కె.సత్యకుమారి, ఎస్.జయలక్ష్మి, కె.శ్యాంబాబు, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోకనకొండ శ్రీనివాసరావు, న్యాయశాఖ సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయంలో...

గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జాతీయ జెండాను కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు ఎగుర వేశారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, డిప్యూటి మేయర్ వేమూరి బుజ్జి పాల్గొన్నారు.

వైసిపి జిల్లా కార్యాలయంలో..

గణతంత్రదినోత్సవం సందర్భంగా గురువారం వైసిపి జిల్లా కార్యాలయలో జాతీయ జెండాను పార్టీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు బాలినేని శ్రీనివాసరెడ్డి, టిజెఆర్ సుధాకర్‌బాబు, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎంఎల్‌సి తూమాటి మాధవరావు, మేయర్ గంగాడ సుజాత, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన పార్టీ కార్యాలయంలో..

గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఎగుర వేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చిట్టెం ప్రసాద్, చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, రాయిని రమేష్, తదితరులుపాల్గొన్నారు.

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

ఏపీఐఐసీ కార్యాలయంలో..

గ్రోత్ సెంటర్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం గుళ్లపల్లి గ్రోత్ సెంటర్‌లోని ఏపీఐఐసీ కార్యాలయంలో జాతీయ జెండాను ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ జె వెంకటేశ్వర్లు ఎగురవేశారు. కార్యక్రమంలో ఏపీఐఐసీసీ సిబ్బంది, సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొన్నారు.

మార్కాపురం: మార్కాపురం పట్టణంలో వాడవాడలా గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం కన్నుల పండుగలా నిర్వహించారు. కమలా హైస్కూలులో ఆ పాఠశాల కరస్పాండెంట్ పెనుగొండ పవన్‌కుమార్ అధ్యక్షతన జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను సబ్ కలెక్టర్ సేతు మాధవన్ ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బిఎస్ గిరికుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించగా మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్కాపురం పట్టణ కేంద్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలల్లో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. స్థానిక కోర్టు ఆవరణంలో న్యాయమూర్తులు వి.ఆదినారాయణ, రమేష్‌నాయుడు జాతీయ జెండాను ఎగరవేశారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ డాక్టర్ మహంతి కిషోర్‌కుమార్, సబ్ రిజిష్టర్ కార్యాలయంలో జాయింట్ సబ్ రిజిష్టర్ ఎం.డి నజ్మాల్‌హుస్సేన్, ఎంపీడీవో కార్యాలయంలో డిడిఓ బి.విన్ సాయికుమార్, తహశీల్దార్ కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ వి.కిరణ్ జాతీయ జెండాను ఎగరవేశారు.

దరిశి: గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. దరిశి తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దారు శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ జెండాను స్థానిక ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ ఎగరవేశారు. డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి వి. నారాయణస్వామిరెడ్డి, సిఐ కార్యాలయం వద్ద సిఐ జె. రామకోటయ్య, ఎస్ఐ కార్యాలయం వద్ద ఎస్ఐ రామకృష్ణ, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ కె. కుకుమకుమారి, మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనురు వై.మహేశ్వరరావు, ఎంఇఒ కార్యాలయం వద్ద ఎంఇఒ రఘురామయ్య జాతీయ జెండాలు ఎగరవేశారు.

దొనకొండ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, ఎంపీడీఓ వసంతరావునాయక్, తహశీల్దార్ కార్యాలయంలో డిటీ శ్రీనివాసరావు, పంచాయతీ, వైకేపీ కార్యాలయాల్లో సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్న దేవానంద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సైదుబాబు, కేజీబీవీలో ఎంపీపీ ఉషామురళీ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కొండపి: మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు పి.సింగరావు, యంపిడివో కార్యాలయంలో యంపిడివో బ్రహ్మయ్య జెండాను ఎగురవేశారు. స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి డిగ్రీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ ఇ.స్వామిదాసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొండపి మండలం లోని పెట్లూరు పంచాయితీ పరిదిలో సచివాలయం వద్ద గ్రామ సర్పంచ్ ఆరెతోటి ఝాన్సీరాణి ఆద్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయంలో..

ముండ్లమూరు: రిపబ్లిక్ డే వేడుకలను మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎస్ ఉషారాణి జెండాను ఎగురవేశారు.

జరుగుమల్లి: జాతీయజెండాను జరుగుమల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ పులిపాలి రామకృష్ణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి బెల్లం నిర్మల, జడ్‌పిటిసి మాతంగి చంద్రలీల, వైస్ ఎంపిపి పులి భిక్షాలు, మాజీ ఎంపిపి బెల్లం సత్యన్నారాయణ పాల్గొన్నారు.

శింగరాయకొండ: మండలంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ విద్యానికేతన్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు జనవిజ్ఞాన వేదిక నాయకుడు డాక్టర్ బి హరిబాబు హాజరయ్యారు. అక్కడ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్ ఉష, విద్యాశాఖ కార్యాలయంలో ఎంయుబి శివ నారాయణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ షేక్ జమీఉల్లా, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ సతీష్ జెండాను ఆవిష్కరించారు.

టంగుటూరు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొండపి రోడ్డులోని వైసీపీ కార్యాలయంలో కొండపి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు జెండా వందనం చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు బీనీడి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మద్దిరాల మమత, పంచాయితీ కార్యదర్శి నర్రా జగదీష్ బాబు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీఓ పి అజిత, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె చిరంజీవి జెండా వందనం చేశారు.

వెలిగండ్ల: వెలిగండ్లలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా జడ్‌పిటిసిల సంఘ అధ్యక్షుడు మరియు వెలిగండ్ల జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు.

పెద్దారవీడు: ఎన్ఎస్ వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాలలో ఎన్ఎస్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఎన్.చంద్రమౌళి, అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్‌విఎస్ కె.రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

కొనకనమిట్ల: మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ప్రసాదరావు, ఎంపిడిఓ కార్యాలయం ఎంపిడిఓ ఆర్.జనార్ధన్, పిహెచ్‌సిలో వైద్యాధికారిఎస్‌పి బాలయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ దీపిక జాతీయ జెండాను ఎగురవేశారు.

పొదిలి: మండలంలో వాడవాడలా గణతంత్ర దినోవ్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి ఎస్ భార్గవి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ డి.భాగ్యలక్ష్మి, గ్రామీణ నీటిసరఫరా కార్యాలయంలో ఇఇ విశ్వనాథరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సిఐ యు సుధాకర్‌రావు, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఒంగోలులోని జిల్లా న్యాయస్థాన ప్రాంగణంలో..

గ్రోత్ సెంటర్‌లోని ఏపీఐఐసీ కార్యాలయంలో..

శింగరాయకొండలో..

మార్కాపురంలో జెండా ఆవిష్కరిస్తున్న సబ్ కలెక్టర్ మాధవన్, డీఎస్పీ కిషోర్‌కుమార్

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-రేపల్లె

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రేపల్లె వైసిపి కార్యాలయం వద్ద రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఇదే రోజున అమలులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ కన్వీనర్ గడ్డం రాధా కృష్ణమూర్తి, మున్సిపల్ చైర్మన్ కట్టా మంగా సుబ్బారావు, వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, విశ్వనాధ్ గుప్తా, ది కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ చదలవాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **పంగులూరు:** డాక్టర్ బిఆర్. అంబేద్కర్ సాధ్యంలో వచ్చిన భారత రాజ్యాంగాన్ని, దాని వారసత్వాన్ని, కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పై ఉందని సిపిఎం రాష్ట్ర నాయకులు నాగబోయిన రంగారావు తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు .రాజ్యాంగాన్ని దెబ్బతీసి ప్రజాస్వామ్య లౌకిక విలువలను నాశనం చేసేందుకు మతతత్వ శక్తులు ప్రయత్నాలు చేస్తున్నాయని తెలిపారు. వాటిని తిప్పి కొట్టి భారత ప్రజాస్వామ్యాన్ని, ప్రజాతంత్ర హక్కులని కాపాడుకోవాలన్నారు. అమెరికా సామ్రాజ్య వాదానికి అనుకూలంగా, భారతదేశాన్ని దాసోహం చేసేందుకు పాలకపక్షాలు ప్రయత్నం చేస్తున్నాయని, ఆ ప్రయత్నాలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. అప్పుడే గణతంత్ర దినోత్సవానికి మనం ఇచ్చే గౌరవమని తెలిపారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గుడిపూడి నాగేంద్రం , ఎంపిపి టి. నాగమ్మ , జడ్‌పిటిసి రాయిని ప్రమీల, ఎంపిటిసి నూతలపాటి రాములు ,నాగాలాండ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బత్తుల వీరనారాయణ, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయని వెంకటసుబ్బారావు, వైసిపి నాయకుడు గుడిపూడి రామారావు, పంచాయతీ సెక్రెటరీ సునీత పాల్గొన్నారు. తహశీల్దారు, ఎంపిడిఒ కార్యాలయాలు, జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలు ఎగరవేసి, రిపబ్లిక్ డే ను ఘనంగా నిర్వహించారు. **చెరుకుపల్లి :** గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ బి. శ్రీనివాసరావు, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు ప్రశాంతి,పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ కొండారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి రత్న ప్రసాద్, మాజీ ఎంపిపి చెన్ను కోటేశ్వరరావు, ఎంఇఒ నవీన్ కుమార్, వైసిపి మండల అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **కారంచేడు :** మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద ఇన్‌ఛార్జి తహశీల్దారు సుశీల, మండల పరిషత్ కార్యాలయం వద్ద కార్యాలయ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ జెండాను

రేపల్లెలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీ మోపిదేవి

ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నీరుకట్టు వాసు బాబు, మండల కోఆప్షన్ మెంబర్ ముల్లానూర్ అహ్మద్ , వైసిపి మండల కన్వీనర్ దండా చౌదరి బాబు, నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు. కారంచేడు పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి బెన్‌హర్,దగ్గుబాడు పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి జ్యోత్స్న జెండాను ఆవిష్కరించారు. **నగరం :** గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. తెలుత ఎన్‌సిసి ఆఫీసర్ గోగినేని హనుమంతరావు పర్యవేక్షణలో ఎన్‌సిసి క్యాండెట్లు కవాతు నిర్వహించారు. **మార్టూరు రూరల్ :** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జడ్‌పి వైస్ చైర్ పర్సన్ చుండి సుజ్ఞానమ్మ జాతీయ జండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నితిన్, ఇన్‌ఛార్జి ఎంఇఒ బండ్ల రాఘవయ్య, ఎంపిపి భూక్యా శాంతి బాయ్, సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో హస్పిటల్ సూపరింటెండెంట్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో అధ్యక్ష, కార్యదర్శులు కమాలుద్దీన్, చిట్టి బాబు గౌరవాధ్యక్షుడు రావుల బాపయ్య, అమ్మ ఆశ్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు జాష్టి అనురాధ మోహనరావు జాతీయ జండా ఎగురవేశారు. అదేవిధంగా వలపర్ల, కోనంకి, బొబ్బేపల్లి, ద్రోణాదుల, నాగరాజుపల్లి ,మార్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మన్నం నిర్మల రూబెన్,బాలప్రసాద్, దుడ్డు డేవిడ్ జెండాను ఎగురవేశారు. **మద్దిపాడు :** మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో ఎస్ఐ శివరామ్, ఎంపిడిఒ వై. శ్రీనివాసరావు,ఎంపిపి వాకా అరుణ కోటిరెడ్డి, వైస్ ఎంపిపి విజయలక్ష్మి, ఎఒ సిహెచ్. సుబ్బారావు, తహశీల్దారు జె. లక్ష్మినారాయణ, గ్రంథపాలకురాలు వసుంధరాదేవి పాల్గొన్నారు.

సంతనూతలపాడు రూరల్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా రెవెన్యూ కార్యాలయం తహశీల్దారు శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ రాఘవేంద్ర జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి విజయ, జడ్‌పిటిసి దుంపా రమణమ్మ, వైస్ ఎంపిపి రాగమ్మ , ఎపిఒ వాసంతి పాల్గొన్నారు. విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద సబ్ ఇంజినీర్ ప్రియదర్శిని, సచివాలయం వద్ద గ్రామ కార్యదర్శి పోతురాజు, సర్పంచి నాగమణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి డాక్టర్ పి.హరిణి జెండాను ఆవిష్కరించారు. **నాగులుప్పలపాడు :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపిడిఒ కుమారి, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు అశోక్ కుమార్ రెడ్డి, వినోదరాయిని పాలెం హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు రమేష్, సర్పంచి ఘట్టమనేని అశోక్ తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు జెండాను ఆవిష్కరించారు. ఉప్పుగుండూరు గ్రంథాలయంలో గ్రంథపాలకురాలు నాగరజని, వాసవీ ఆధ్వర్యంలో కొంజేటి సురేష్ బాబు సామాజిక సేవాకార్యకర్త శామ్యూల్ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి,డిప్యూటీ తహశీల్దారు జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **సంతమాగులూరు:** స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సాంబశివరావు, ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు, గ్రామ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.**వేటపాలెం :** మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో ఇన్‌ఛార్జి తహశీల్దారు గరిక మహేశ్వరి జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ శర్మ, పాపాయిపాలెంలో ప్రత్యేక అధికారి, అక్కాయపాలెంలో కార్యదర్శి పూర్ణకుమారి, పోలీస్‌స్టేషన్‌లో రైటర్ సీతారామిరెడ్డి జెండాను ఆవిష్కరించారు. **పర్చూరు:** 74వ గణతంత్రదినోత్సవ వేడుకలను మండలంలో వాడవాడలా నిర్వహించారు. కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి ఎం.కుముదిని జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి వి.నాగేశ్వరరావు నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావి సత్యనారాయణ, కార్యదర్శి తులసి రాజేష్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. మార్కెట్ యార్డు ఆవరణలో గ్రేడ్-1 కార్యదర్శి, పంచాయతీ కార్యాలయం వద్ద మల్లా అంజమ్మ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ జి.లక్ష్మీదేవి, ఎంపిపి మేకా ఆనందకుమారి, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు కె.నెహ్రూబాబు, వ్యవసాయ కార్యాలయం వద్ద ఎడిఎ మోహన్‌రావు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ జివి. చౌదరి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పంగులూరులో మాట్లాడుతున్న నాగబోయిన రంగారావు

పర్చూరులో జెండా ఆవిష్కరిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి కుముదిని

వైసిపి కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- చెరుకుపల్లి

వైసిపి కార్యాలయ భవన నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు గురువారం శంకుస్థాపన చేశారు. ఆరుంబాక ప్రధాన రహదారి ప్రక్కన ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు. అనంతరం ఆరుంబాక గ్రామంలో సిసి రోడ్లకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు దొంతిబోయిన వెంకటేశ్వర రెడ్డి, ఎంపిపి మతి దివాకర రత్న ప్రసాద్, మాజీ ఎంపిపి చెన్ను కోటేశ్వరరావు, వైస్ ఎంపిపి పైనం రంగారెడ్డి,కామినేని కోటేశ్వర రావు, ఎంపిటిసి రావూరి సునీత శివ నాగేశ్వరరావు, మండల

శంకుస్థాపనలో రాజ్యసభ్యులు మోపిదేవి వెంకట రమణారావు

బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడు రావూరి ఆంజనేయులు, కొతరపు గణేశ్వర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుడి పరామర్శ

మండల పరిధిలోని ఆరుంబాక గ్రామ శివారులోని ఏమినేని వారి పాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు దాసరి శ్రీనివాసరావు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అందులో భాగంగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు దాసరి శ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండెపోటుతో విఆర్ఒ మృతి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

కాంతారావు (ఫైల్)

మండలంలోని కండ్లగుంట, ఒమ్మెవరం సచివాలయాల విఆర్ఒగా పనిచేస్తున్న కాంతారావు గురువారం గుండె పోటుతో గురువారం మతిచెందారు. ఆయన మృతదేహానిన స్వగ్రామమైన చిన్నగంజాం మండలం పెద్దగంజాంకు తరలించారు కాంతారావు భౌతికకాయాన్ని తహశీల్దారు అశోక్ కుమార్ రెడ్డి ,డిప్యూటీ తహశీల్దార్ జయలక్ష్మి, విఆర్ఒలు సందర్శించి పులమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. మట్టిఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు నగదు అందజేశారు.

జీతం రాక .. మందులు వాడక..

కాంతారావు ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్నారు.ఈ నేపథ్యంలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా మందులు వినియోగించాల్సి ఉంది. అయితే గతనెలలో జీతం రాలేదు. దీంతో కాంతారావు మందులు కొనుగోలు చేయలేదు. ప్రతి రోజు వినియోగించాల్సిన మందులు వాడకపోవడంతో ఆయన ప్రాణాలకు ముంపు వాటిల్లింది.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-వేటపాలెం

జాండ్రపేట బివి అండ్ బిఎన్ హైస్కూల్ 1987-88 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సరదాగా గడిపారు. అనంతరం అప్పట్లో తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు గుత్తి హేరంబరావు, పూర్వ విద్యార్థి సెక్రటరీ పన్నెం మల్లికార్జునబాబును సన్మానించారు. పూర్వ విద్యార్థులు లవకుమార్, గుత్తి సుబ్బునాగులు, తారక రామారావు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంచులు పంపిణీ

ప్రజాశక్తి-పర్చూరు

పర్యావరణ-పరిరక్షణలో భాగంగా రోటరీక్లబ్ ఆధ్వర్యంలో గుడ్డ సంచులు గురువారం పంపిణీ చేశారు. పర్చూరులో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన 15 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు, సపోర్ట్ అధ్యక్షుడు గడ్డిపాటి శ్రీనివాసరావు, సర్పంచి మల్లా అంజమ్మ శ్రీనివాసరావు, ఉపసర్పంచి గాదె సురేష్, క్లబ్ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, సభ్యులు కొల్లా నరేంద్రకుమార్, కాసా అశోక్, కోట హరిప్రసాద్, పి.ఉదయభాస్కర్, పి.చంద్ర పాల్గొన్నారు.

ఆల్ఇన్‌వన్ పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లులోని ఎన్ఆర్ అండ్ వివిఎస్ ఆర్ బాలికోన్నత పాఠశాల, పావులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఆల్ఇన్‌వన్ పుస్తకాలను జడ్‌పిటిసి భవనం శ్రీలక్ష్మి శ్రీనివాసరెడ్డి దంపతులు గురువారం అందజేశారు.ఈ సందర్భంగా వారు పదో తరగతిలో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. లక్ష్యాన్ని ఎంచుకొని ఆదిశగా చదువులో రాణించాలని తెలిపారు. క్రమశిక్షణతో చదవాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నల్లమోతు రమేష్‌బాబు, ఎంపిటిసి షేక్ హయ్యేషాబుదే, రావి పేరయ్య, చిట్టిబాబు, ప్రధానోపాధ్యాయులు వి.ఉదయకుమారి, సిహెచ్.గిరిజా, పిఎసిఎస్ అధ్యక్షుడు పులఖండం రామకృష్ణారెడ్డి, నాగిరెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

టైక్వాండో విజేతలకు అభినందన

ప్రజాశక్తి-కొండపి

టైక్వాండోలో రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని బహుమతులు సాధించిన బాలికలకు కట్టావారిపాలెం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ దంపతులు రావెళ్ల రాజారావు అభినందనలు తెలియచేశారు. గురువారం నాడు మండలంలోని కట్టావారిపాలెం గ్రామంలో బాలికలకు అభినందన సభ నిర్వహించారు. ఈ సభలో టైక్వాండో రాష్ట్ర స్థాయి మరియు జాతీయ స్థాయి పోటీలో పాల్గొని బంగారు, వెండి, రజిత పతకాలు సాధించిన అద్దేపల్లి సిరిచందన, రావుళపల్లి చందన, పెండ్యాల శరణ్య, కంచాల తేజవిష్ణు వర్ధన్, కంచాల వెంకట దినేష్‌లకు ఎన్.ఆర్.ఐ దంపతులు డాక్టర్ రావెళ్ల రాజారావు, విజయలక్ష్మి బహుమతి ప్రదానం చేసి అభినందించారు. తదనంతరం గ్రామ ప్రజలకు నిస్వార్థ సేవ చేస్తున్న మన ఊరి ఆరోగ్య వికాసం కార్యకర్తలను సన్మానించారు. డాక్టర్ రాజారావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా చేసే సేవా కార్యక్రమాలకు ఎన్ఆర్ఐల సహకారం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొక్కిసం సుబ్బారావు, మానికొండ వెంకటేశ్వర్లు, వీరామొసు మస్తాన్, గుంటుపల్లి పద్మావతి, మాగులూరి నాగరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా అభివృద్ధిలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ప్రశంస పత్రాలను కలెక్టర్ విజయకృష్ణన్ గురువారం అందజేశారు. జిల్లా అధికారులలో డ్వామా పిడి వై శంకర్ నాయక్, పశుసంవర్థక శాఖ జెడి డాక్టర్ ఎం హనుమంతరావు, ఎక్సైజ్ శాఖ అధికారిణి కె.విజయ, అగ్నిమాపక శాఖ అధికారి సి.మాధవ నాయుడు, డి ఆర్ డి ఏ బి.అర్జునరావు ఉన్నారు. 89 మంది ద్వితీయ శ్రేణి అధికారులు, 323 మంది మండల, గ్రామస్థాయిలోని సిబ్బందికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు, ఎఎస్పీ మహేష్ బాబు, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి, జిల్లా అధికారులు ప్రముఖులు పాల్గొన్నారు.

ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న కలెక్టర్, ఎస్పి, జేసీ

ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా రాజశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మేజర్ పంచాయితీ కార్యదర్శిగా పని చేస్తున్న ఈదుల రాజశేఖర్‌రెడ్డి జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం ఒంగోలులో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ద్వారా పురస్కారాన్ని, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

ఎన్‌జిఒ సంఘం అధ్యక్షుడికి ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి-పొదిలి

మండలంలోని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, పొదిలి తాలూకా ఎన్‌జిఒ సంఘం అధ్యక్షులు నారు శ్రీనివాసరెడ్డి జిల్లా స్థాయి ఉత్తమ హెల్త్ సూపర్వైజర్ అవార్డు అందుకున్నారు. గురువారం ఒంగోలులో కలెక్టర్ దినేష్‌కుమార్ ద్వారా ప్రశంసా పత్రం అందుకున్నారు. వీరితో పాటు పొదిలి మండల రెవెన్యూ సిబ్బంది కలెక్టర్ ద్వారా ఉత్తమ అవార్డులు అందుకున్నారు. వారిలో మండల సర్వేయర్ బ్రహ్మం, విలేజ్ సర్వేయర్లు మాలిక్, రాజేష్, రాయుడు, సామేలు, విజయ్ చంద్ ఉన్నారు.

నాలుగో రోజుకు చేరిన రిలే దీక్ష

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

స్వచ్ఛభారత్ కార్మికుని విధుల్లోకి తీసుకోవాలని స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే దీక్ష గురువారానికి 4వ రోజుకు చేరింది. సిఐటియు మండల అధ్యక్షురాలు జి.పద్మావతి, మెప్మా ఆర్‌పి యూనియన్ నాయకురాలు పి.సాయిలక్ష్మి, మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం నాయకురాలు ఎన్.లక్ష్మీదేవి, ఎ.కుమారి దీక్షను ప్రారంభించారు. కార్మికుడి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు అండగా ఉంటామని తమ మద్దతు తెలిపారు.

అథ్లెటిక్స్ క్రీడాకారుడికి నగదు సాయం

ప్రజాశక్తి-పిసిపల్లి

గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రామ నాయకులు చెరుకూరి సతీష్ అథ్లెటిక్స్‌లో 2వ స్థానంలో రాణించిన బి.రేవంత్‌బాబుకు రూ.2 వేలు ఆర్థిక సాయం అందజేశారు. బాలుడి భవిష్యత్తు విజయాలకు అయ్యే ఖర్చు తామే అందిస్తామని హామీ ఇచ్చారు.

గణతంత్ర వేడుకల్లో విద్యార్థుల విన్యాసం

జిల్లాను అన్ని రంగాల్లో

అభివృద్ధి చేసేందుకు చర్యలు

కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ వెల్లడించారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాపట్ల పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ లో స్వాతంత్ర్య సమరయోధులు చీరాలకు చెందిన పింగళి వెంకయ్య మనుమరాలు రమాదేవిని, యాజిలికి చెందిన యారం వెంకయ్య భార్య అన్నమ్మ ను కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేసే స్టాల్స్ ఆకట్టుకున్నాయి. శకటాల ప్రదర్శనలో డి.ఆర్.డి.ఏ మరియు గృహ నిర్మాణ శాఖలకు మొదటి బహుమతి ఇచ్చారు. చేనేత జౌళి, విద్యాశాఖకు రెండవ బహుమతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి, జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా ఎస్.పి వకుల్ జిందాల్,జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివ జ్యోతి, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి రవీంద్ర, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి పార్థసారథి, ఆదనపు ఎస్.పి మహేష్, జిల్లా అధికారులు, పాఠశాలలు విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

జీవో నెం.145 రద్దు పట్ల హర్షం

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రయివేటు లేఅవుట్లలో ఐదుశాతం స్థలాన్ని ప్రభుత్వానికి కేటాయించాలని ఇచ్చిన జీఓ నెంబర్ 145ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం పట్ల (కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా) క్రెడాయ్ ఒంగోలు చాప్టర్ అధ్యక్ష, కార్యదర్శులు మద్దులూరి హరి ప్రేమ్‌నాథ్, నాతాని రఘురామయ్యలు గురువారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జీఓ రద్దు పట్ల నిర్మాణ రంగం, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వారితో పాటు సామాన్య ప్రజానీకం కూడా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయం ఇప్పటికే ఎన్నో సమస్యలతో అతలాకుతం అవుతున్న రియల్‌ఎస్టేట్ రంగానికి ఊతం ఇచ్చేదిగా ఉందని చెప్పారు. దీని వల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జీఓ రద్దు నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి, మున్సిపల్ మంత్రికి, మున్సిపల్ ఉన్నతాధి కారులకు కృతజ్ఞతలు తెలిపారు. నిర్మాణ రంగానికి చెందిన బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యల పరిష్కారానికి కూడా మున్ముందు రాష్ట్ర ప్రభుత్వం సానుకూల దృక్పదంతో స్పందించి పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జీఓ నెంబర్ 145 రద్దు ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని చెప్పారు.

కృతజ్ఞతలు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో
ఈరోజు జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో
జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఐఏఎస్ చేతుల మీదుగా
బెస్ట్ ఇంజనీరింగ్ అవార్డు అందుకున్న రాచర్ల మండలం,
రాచర్ల సచివాలయం - 1 ఇంజనీరింగ్ అసిస్టెంట్
షేక్ నాయబ్ రసూల్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు

షేక్ నాయబ్ రసూల్
ఇంజనీరింగ్ అసిస్టెంట్
రాచర్ల సచివాలయం - 1, రాచర్ల మండలం

ఉక్కటూరి
గోవింద్ రాజు యాదవ్
గిద్దలూరు

ఉత్తమ ఉద్యోగ అవార్డు గ్రహీతలకు విజయోత్సవ శుభాకాంక్షలు...

దామర్ల జయరాజ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్,బైటమంజులూరు.
ఉప్పల మూర్తి రమేష్ ,ఎనర్జీ అసిస్టెంట్ పంగులూరు.
కూరపాటి విజయ్ కుమార్, డిజిటల్ అసిస్టెంట్ పంగులూరు-1.
బుద్ధాపు కృపానిధి, గ్రామపంచాయతీ సెక్రటరీ, ఆరికట్లవారిపాలెం.
చాట్రాసి హరిబాబు, సర్వేయర్, కోటపాడు

బందెల పద్మనాభరావు, వెటర్నరీ అసిస్టెంట్, అలవలపాడు
ఇప్పర్ల బుల్లయ్య, వి.ఆర్.ఓ. కోటపాడు
మూకిరి శ్రావణి, హెల్త్ అసిస్టెంట్, రామకూరు
చింతా శ్రీ లక్ష్మీ ప్రియ, హార్టికల్చర్ అసిస్టెంట్ ,చందలూరు
శ్రీ సాయి చరణ్ నాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్, ముప్పవరం
కాటా శ్రీ అనంతలక్ష్మి, మహిళా కానిస్టేబుల్ ,ముప్పవరం

ప్రజలతో మమేకమవుతూ.. ఉద్యోగ నిర్వహణలో ఉన్నత సేవలందిస్తూ.. మండల ప్రగతి లో స్ఫూర్తి గా నిలిచి రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ చేతులు మీదుగా అవార్డ్స్ అందుకున్న మా సహచర ఉద్యోగ మిత్రులకు అభినందన శుభాకాంక్షలు తెలుపుతూ...

సచివాలయాల సిబ్బంది, పంగులూరు మండలం, బాపట్ల జిల్లా.